:: “శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం” ::

:: రచన : శ్రీ తాళ్ళపాక పెదతిరుమలాచార్య – తేది : 11.03.2022 ::

:: గానం : “సంగీత కళానిధి” శ్రీ నేదునూరి కృష్ణమూర్తి గారు

మరియు శ్రీ మల్లాది సోదరులు ::

**01.** పల్లవి : మనసిజ గురుఁడితఁడో మఱియుఁ గలఁడో వేద ।
వినుతుఁ డీతఁడు గాక వేరొకఁడు గలఁడో ॥
॥ మనసిజ ॥

**02.** చరణం : అందరికి నితఁడెపో అంతరాత్ముఁడనుచు - ।
అందు రితఁడో మఱియు అవల నొకఁడో ।
నందక ధరుఁడు జగన్నాథుఁడు అచ్యుతుడు గో- ।
విందుఁ డీతఁడుగాక వేరొకఁడు గలఁడో ॥
॥ మనసిజ ॥

**03.** చరణం : తనర నిందరికిఁ చైతన్య మొసఁగిన ఆతఁ - ।
డొనర నితఁడో మఱియు నొకఁడు గలఁడో ।
దినకర శతతేజుఁడగు దేవ దేవుడు, త - ।
ద్వినుతుఁ డీతఁడుగాక వేఱొకఁడు గలఁడో ॥
॥ మనసిజ ॥

**04.** చరణం : పంకజ భవాదులకుఁ పరదైవ మీతఁడని ।
అంకింతు రితఁడో అధికుఁడొకఁడో ।
శాంకరీ స్తోత్రములు సతతమునుఁ గైకొనెడి - ।
వేంకట విభుఁడో గాక వేరొకఁడు గలఁడో ॥
॥ మనసిజ ॥

\- - -

:: “శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం” ::

:: రచన : శ్రీ తాళ్ళపాక పెదతిరుమలాచార్య – తేది : 11.03.2022 ::

:: గానం : “సంగీత కళానిధి” శ్రీ నేదునూరి కృష్ణమూర్తి గారు

మరియు శ్రీ మల్లాది సోదరులు ::

**01.** పల్లవి : మనసిజ గురుఁడితఁడో మఱియుఁ గలఁడో వేద ।
వినుతుఁ డీతఁడు గాక వేరొకఁడు గలఁడో ॥
॥ మనసిజ ॥

**02.** చరణం : అందరికి నితఁడెపో అంతరాత్ముఁడనుచు - ।
అందు రితఁడో మఱియు అవల నొకఁడో ।
నందక ధరుఁడు జగన్నాథుఁడు అచ్యుతుడు గో- ।
విందుఁ డీతఁడుగాక వేరొకఁడు గలఁడో ॥
॥ మనసిజ ॥

**03.** చరణం : తనర నిందరికిఁ చైతన్య మొసఁగిన ఆతఁ - ।
డొనర నితఁడో మఱియు నొకఁడు గలఁడో ।
దినకర శతతేజుఁడగు దేవ దేవుడు, త - ।
ద్వినుతుఁ డీతఁడుగాక వేఱొకఁడు గలఁడో ॥
॥ మనసిజ ॥

**04.** చరణం : పంకజ భవాదులకుఁ పరదైవ మీతఁడని ।
అంకింతు రితఁడో అధికుఁడొకఁడో ।
శాంకరీ స్తోత్రములు సతతమునుఁ గైకొనెడి - ।
వేంకట విభుఁడో గాక వేరొకఁడు గలఁడో ॥
॥ మనసిజ ॥

\- - -